Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 157 | ఆదివారం 23 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

IRS PUBLICATIONS
irspublications12@gmail.com



## పుట్టపర్తి.. సత్యసాయి బాబా పవిత్ర భూమి

- బాబా ఒక ఉద్దేశం కోసమే జీవించారు
- మన కోసం 'సాయి సిద్ధాంతాన్ని' ఇచ్చి వెళ్లారు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, నవంబర్ 22, సూర్యవాస్తవం:** శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విలువల ఆధారిత, వ్యక్తిత్వ నిర్మాణమే కేంద్రంగా ఉన్న శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవానికి హాజరైనందుకు గౌరవంగా ఉందన్నారు, ఇవాళ పట్టభద్రులవుతున్న గ్రాడ్యుయేట్లందరికీ నా హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. భగవాన్ బాబా విశిష్టమైన విద్యా విధానానికి ఇక్కడున్న విద్యార్థులంతా ప్రతిరూపాలు అన్నారు. ఈ విద్యా విధానం విద్యార్థులను వృత్తిపరంగా సమర్థులుగా, సామాజిక బాధ్యత కలిగినవారిగా ఆధ్యాత్మిక స్పృహ కలిగిన వ్యక్తులుగా సంస్థ తీర్చిదిద్దిందన్నారు,సత్యసాయి ఒక ఉద్దేశ్యంతో ఈ లోకానికి వచ్చారు. ఒక ఉద్దేశ్యం కోసమే జీవించారు... మన కోసం 'సాయి సిద్ధాంతాన్ని' ఇచ్చి వెళ్లారనీ తెలిపారు. బోధనా మాధ్యమం క్రమశిక్షణ, ప్రేమ అనేవి విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్ లాంగ్వేజీలన్నీసేవే అని సత్య సాయి బాబా చెప్పారు.ఇప్పుడు పట్టభద్రులు అయిన వారంతా నిస్వార్థ సేవ, కరుణ నిజాయితీ అనే విలువలను ఆచరించాలన్నారు,భారతదేశం వేల సంవత్సరాలుగా తన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రపంచంతో పంచుకుంటోందన్నారు. వసుధైక కుటుంబకం" – అంటే "ప్రపంచమంతా ఒకే కుటుంబం" అనేది శాశ్వత సందేశం... మన సంస్కృతికి గుండెకాయ వంటిదన్నారు. శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థ విద్యాభ్యాసంతో పాటు నీతి, విలువలను కూడా మిళితం చేస్తుందన్నారు. సైన్స్,టెక్నాలజీ, ఆర్ట్స్ వంటి రంగాల్లో నైపుణ్యంతో పాటు, సామాజికంగా ఉపయోగపడే

2 లో

### ఆధ్యాత్మిక సంస్థలు దేశ నిర్మాణానికి

# కీలక సహకారం

**రాష్ట్రపతి ద్రౌపతి ముర్మూ**



**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, నవంబర్ 22, సూర్యవాస్తవం:** శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం ఆంధ్రప్రదేశ్ పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ హాజరయ్యారు,ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. పురాతన కాలం నుంచి మన సాధువులు, ఋషులు వారి చర్యలు, మాటల ద్వారా సమాజానికి మార్గనిర్దేశం చేస్తున్నారని అన్నారు. ఈ మహాత్ములు సమాజ సంక్షేమం కోసం అనేక పనులు చేశారని.. అటువంటి గొప్ప వ్యక్తులలో శ్రీ సత్యసాయి బాబా ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ఆయన ఎల్లప్పుడూ సమాజ సంక్షేమం కోసం పని చేశారని అన్నారు. 'మానవ సేవయే మాధవ సేవ' అనే నమ్మకాన్ని శ్రీ సత్యసాయి బాబా ప్రధానంగా

2 లో

### ఓట్ చోరికి వ్యతిరేకంగా

## కాంగ్రెస్ మరో పోరాటానికి సిద్ధం




**హైదరాబాద్, సూర్యవాస్తవం:** ఓట్ చోరికి వ్యతిరేకంగా కాంగ్రెస్ మరో పోరాటానికి సిద్ధమవుతోంది.దేశరాధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో డిసెంబర్ 14న భారీ ర్యాలీ నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణను ఈ సభలో హైలైట్ చేయనుంది. కాంగ్రెస్ 'మహా ర్యాలీ' వివరాలను పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వివరిస్తూ, డిసెంబర్ 14వ తేదీ మధ్యాహ్నం 1.30 గంటలకు ర్యాలీ ప్రారంభ మవుతుందని చెప్పారు. ఇవాళ ప్రజాస్వామ్యాన్ని కమ్మేస్తున్న అతిపెద్ద ప్రమాదం ఓట్ చోరీ అని, దేశ రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా రామ్‌లీలా నుంచి గట్టి సందేశాన్ని ప్రజల్లోకి పంపుతామని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సమగ్ర ఓటర్ల జాబితా సవరణ సర్వే(సర్)ను వ్యతిరేకిస్తూ ఈ ఏడాది ఆగష్టులో బీహార్‌లో ఓట్ అధికార్ యాత్రను రాహుల్ గాంధీ చేపట్టిన విషయం తెలిసిందే. ఆర్జేడీతో కలిసి బీహార్ వ్యాప్తంగా

2 లో

### సత్యసాయిబాబా సందేశాలు

## ప్రపంచానికి మార్గనిర్దేశం

- యువ గ్రాడ్యుయేట్లకు ఉపరాష్ట్రపతి స్ఫూర్తి
- ఐటీ, ఎలక్ట్రానిక్స్, స్కిల్స్ డెవలప్‌మెంట్ మంత్రి నారా లోకేష్



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, నవంబర్ 22, సూర్యవాస్తవం:** పుట్టపర్తిలో శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ స్కిల్స్ డెవలప్‌మెంట్ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. యువ గ్రాడ్యుయేట్లకు ఉపరాష్ట్రపతి స్ఫూర్తి – ధైర్యం, త్యాగం, ఆధ్యాత్మిక కేంద్రంగా

2 లో

# గరుడ వాహనంపై సిరులతల్లి కటాక్షం

**తిరుచానూరు, సూర్యవాస్తవం**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం రాత్రి అమ్మవారు శ్రీవారి బంగారు పాదాలు ధరించి గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా, మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ ఆలయ నాలుగు మాడ వీధుల్లో రాత్రి 7 గంటలకు అమ్మవారి గరుడ వాహన సేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు.గరుడసేవ రోజున అమ్మవారికి శ్రీవారి స్వర్ణ పాదాలు అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. గరుడసేవ రోజున తిరుమలలో స్వామివారు తనకు అత్యంత ప్రీతిపాత్రమైన గరుత్మంతునిపై

2 లో



సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# పుట్టపర్తి.. సత్యసాయి బాబా పవిత్ర భూమి

(మొదటిపేజీ తరువాయి)
పరిశోధనలపై ఇక్కడ బలమైన ప్రాధాన్యత ఉందన్నారు,శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థ సాయి సిద్ధాంతాన్ని, సూత్రాల ద్వారా అత్యుత్తమ యువ మేధావులను తీర్చిదిద్దింది 21వ శతాబ్దం భారతదేశానిది... 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాయన్నారు, 1990ల మధ్యలో సాంకేతిక పురోగతి అనేది ప్రారంభమైందనీ, ఇది హైదరాబాద్‌తో సహా అనేక నగరాలను ప్రపంచ ఐటీ హబ్‌లుగా మార్చిందన్నారు. భారతదేశానికి అధిక జనాభా వల్ల ప్రయోజనాలు కలుగుతున్నాయన్నారు, ఇది మనకు అద్భుతమైన ఫలితాలను ఇస్తుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బలమైన నాయకత్వం మనకు ఉందన్నారు,ఈ అనుకూలతలన్నీ సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశం 10వ స్థానం నుంచి 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి ఉపయోగపడింది. 2047 నాటికి మనం ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా అవతరిస్తాం అని ఆశా భావం వ్యక్తం చేశారు. దీనిని సాధించడానికి మనం భవిష్యత్తు రంగాలు అయిన డేటా సెంటర్లు, క్వాంటం, ఏరోస్పేస్, డ్రోన్, అంతరిక్షం, సెమీకండక్టర్, రక్షణ రంగాలలోని పెట్టుబడులపై దృష్టి సారిస్తున్నామన్నారు, ప్రస్తుతం పునరుత్పాదక విద్యుత్ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం, దేశంలో ఉన్న అన్ని ఫ్యూచర్ టెక్నాలజీలను ఏపీకి తెస్తున్నాం, సీఐఐ సదస్సులో రూ. 13.25 లక్షల పెట్టుబడులు తెచ్చాం... 16 లక్షల ఉద్యోగాలు రానున్నాయన్నారు, డేటా సెంటర్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులను గూగుల్ పెట్టనుందన్నారు, వినూత్న ఆలోచనలకు వేదికగా ఆర్టీఐహెచ్ ఉందన్నారు, కొత్త ఆలోచనలతో వచ్చిన వారితో కంపెనీలు పెట్టేలా అన్ని అవకాశాలు కల్పిస్తున్నానన్నారు,ఇప్పుడు ఒన్ ఫ్యామ్లీ-ఒన్ ఎంటర్ ప్రెన్యూర్, ఒన్ ఫ్యామ్లీ-ఒన్ ఏఐ టెక్నిషీయన్ అనే సిద్ధాంతంతో పని చేస్తున్నామన్నారు. భారత దేశంలో తెలుగు వాళ్లు నెంబర్-1గా ఉండేలా పని చేస్తున్నామన్నారు, ప్రపంచానికి నాయకత్వం వహించేలా భారతదేశం ఎదగడానికి ఈ రంగాల ద్వారా మార్గం సుగమం చేసుకోవాలన్నారు. భవిష్యత్ కాలంలో ప్రస్తుతం విద్యార్థులు, నైపుణ్యమున్న యువతదే ముఖ్యమైన పాత్ర కీలకమైనదన్నారు, విద్యార్థులు, యువతే దేశానికి సంరక్షకులు, ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో విలువలతో ఉండాలన్నారు, సాయి సిద్ధాంతం అమలు చేస్తూనే, సాంకేతికత, ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా సంక్షేమానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయండి. బాబా తన బోధనలు, సందేశాలు, స్వచ్ఛంద స్ఫూర్తి అంతర్ దృష్టి ద్వారా ప్రపంచంలోని నలుమూలల ఉన్న లక్షలాది మందిని కోట్ల మందిని ప్రభావితం చేయగలిగారు. సాయి సిద్ధాంతాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలన్నారు,సాయి బాబా స్ఫూర్తితో వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీని రూపొందించేలా కృషి చేయాలన్నారు, కోయంబత్తూరు గాంధీగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కు పేరుందన్నారు,నిత్యం ప్రజలకు సేవ చేయాలని తపన పడుతూ ఉంటారన్నారు. సత్యసాయి జయంత్యుత్సవాలకు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతితో సహ రాజ్యాంగ బద్ధ పదవుల్లో ఉన్న వారంతా వచ్చారు... సత్యసాయి బాబా గొప్పదనం ఇది, పుట్టపర్తి అనేది సత్యసాయి బాబా ప్రవిత్ర భూమి అన్నారు.

## సత్యసాయిబాబా సందేశాలు ప్రపంచానికి మార్గనిర్దేశం

(మొదటిపేజీ తరువాయి)
రాయలసీమ ప్రసిద్ధి సత్యసాయిబాబాకు జన్మనిచ్చిన నేల రాయలసీమ - సత్యసాయి బాబా సందేశాలు వర్సిటీకే కాదు.. ప్రపంచానికి మార్గనిర్దేశం - సత్యసాయి వర్సిటీలో విద్యార్థుల వ్యక్తిత్వం తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా స్థాపించిన విలువాధారిత విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అభివర్ణించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ప్రతి అడుగు భగవాన్ బాబా ప్రేమ, దైవత్వం, ఆధ్యాత్మిక శాంతిని అనుభవింప జేస్తుందని పేర్కొన్నారు. బాబా చేపట్టిన జలసేవ, వైద్యసేవ, మానవసేవ కార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మందిని స్పృశించాయని స్మరించారు. భగవాన్ నిర్మించిన ఈ సంస్థ సాధారణ విశ్వవిద్యాలయం మాత్రమే కాకుండా, తలు జ్ఞానం, హృదయయికరుణ, చేయిసేవ ఆధారంగా మానవ వికాసాన్ని తీర్చిదిద్దే ఆధునిక గురుకులమని మంత్రి లోకేష్ అన్నారు. విద్య లక్ష్యం ఉద్యోగం కాదు, స్వభావం" అనే బాబా సందేశాన్ని నేడు ప్రపంచం మరింతగా అనుస రించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇన్‌స్టిట్యూట్ అందిస్తున్న విలువలతో కూడిన బహుశాఖా విద్య, క్రమశిక్షణ, సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు ఎన్ ఈ పి - 2020 లక్ష్యాలకు సమానంగా ఉన్నాయని అన్నారు. భగవాన్ బాబా సందేశమైన "నేను నీలోనే ఉన్నాను. నీతోనే ఉన్నానని ఉటంకిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు ఆశీర్వచనాలు అందించారు.

## ఓట్ చోరికి వ్యతిరేకంగా కాంగ్రెస్ మరో పోరాటానికి సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)
యాత్ర నిర్వహించి..సర్ పేరుతో ఈసీ ఓటు చోరీ వ్యవహారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. బీజేపీతో కలిసి ఈసీ ఓటు చోరీకి పాల్పడుతుందని బహిరంగంగా విమర్శించారు. హర్యానా, రాజస్థాన్, మహారాష్ట్రల్లో బీజేపీ ఓట్ల చోరి ద్వారా అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు.

# గరుడ వాహనంపై శ్రీపద్మావతి అమ్మవారి కటాక్షం



(మొదటిపేజీ తరువాయి)
విహరిస్తారు. తిరుచానూరులో అమ్మవారికి గరుడ సేవ జరుగుతున్నపుడు శ్రీవారు తన గుర్తుగా అమ్మవారికి తన బంగారు పాదాలను పంపుతున్నారు. గరుడుడు నిత్యసూరులలో అగ్రేసరుడు. గరుడుని రెండు రెక్కలు జ్ఞాన వైరాగ్యాలకు చిహ్నాలుగా పురాణాలు చెబుతున్నాయి. శ్రీవారు, అమ్మవారిని గరుడాళ్వార్లు దాసుడిగా, చాందినీగా, ఆసనంగా, వాహనంగా సేవిస్తున్నారు. గరుడపచ్చను వక్షస్థలంలో అలంకారంగా ధరించే శ్రీవారు, పద్మావతీ సమేతంగా నిజసుఖాన్ని ప్రసాదిస్తారని పురాణాలు తెలియజేస్తున్నాయి. జ్ఞానవైరాగ్యాల్ని ప్రసాదించే గరుడ వాహన సేవలో అలమేలు మంగమ్మను దర్శించి సేవించినవారికి మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, పనబాక లక్ష్మి, సాంబశివరావు, జానకి దేవి, జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్ఓ కే.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, శ్రీనివాస చార్యులు, అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**స్వర్ణరథంపై శ్రీ మహాలక్ష్మి కటాక్షం**

తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం సాయంత్రం అమ్మవారు స్వర్ణరథంపై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 4.20 గంటల నుండి ఆలయ మాడ వీధుల్లో ఈ ఉత్సవం జరిగింది. కాంతులీనుతున్న స్వర్ణ రథంపై శ్రీ పద్మావతి అమ్మవారు విశేష స్వర్ణ, వజ్రాభరణాలను ధరించి భక్తులకు కనువిందు చేశారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని స్వర్ణరథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ హరేంద్రనాథ్, ఎస్ ఇ- 3 జగదీశ్వర్ రెడ్డి, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**సర్వభూపాల వాహనంపై సిరులతల్లి**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం ఉదయం అమ్మవారు సర్వభూపాల వాహనంపై దర్బార్ కృష్ణుడి అలంకారంలో విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులను కటాక్షించారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు నారికేళం, కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీవారి హృదయపీఠంపై నిలిచి లోకాన్ని కటాక్షిస్తున్న కరుణాంతరంగ అలమేలు మంగ. సర్వభూపాలురు వాహనస్థానీయులై అమ్మవారిని సేవించి తరిస్తున్నారు. ఇందులో దిక్పాలకులు కూడా ఉన్నారు. తూర్పు దిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణానికి యముడు, నైరుతికి నిర్మతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు అష్టదిక్పాలకులుగా ఉన్నారు. వీరంతా నేడు జగదేకవీరుడైన శ్రీవారి అర్ధాంగిని సేవించి తరిస్తున్నారు. టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, సివిఎస్వో శ్రీ కే.వి. మురళీ కృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, అర్చకులు బాబు స్వామి, శ్రీనివాసా చార్యులు, పలువురు అర్చకులు, ఇతర ఉన్నతాధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# ఆధ్యాత్మిక సంస్థలు దేశ నిర్మాణానికి కీలక సహకారం

(మొదటిపేజీ తరువాయి)
తెలియజేస్తూ.. ఈ ఆదర్శాన్ని అనుసరించమని భక్తులకు సూచించారని తెలిపారు. ఈ విధంగా ఆయన ఆధ్యాత్మికతను ప్రజా సంక్షేమం వైపు మళ్లించారని వ్యాఖ్యానించారు. ఆయన ఆధ్యాత్మికతను నిస్వార్థ సేవ, వ్యక్తిగత పరివర్తనతో మేళవించారన్న ఆమె.. కోట్లాది మందిని సేవా మార్గాన్ని అనుసరించేతి ఆయన ప్రేరేపించారని అన్నారు. ఆదర్శాలను ఆచరణలోకి తీసుకొచ్చేందుకు శ్రీ సత్యసాయి బాబా అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని రాష్ట్రపతి అన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యత గల ఉచిత విద్యను శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అందిస్తోందని పేర్కొన్నారు. ఇది విద్యా నైపుణ్యాన్ని వ్యక్తిగత వికాసంతో మిళితం చేస్తుందని అన్నారు. విద్యతో పాటు నాణ్యతతో కూడిన ఉచిత వైద్య సంరక్షణ ద్వారా కూడా సత్యసాయి బాబా లక్ష్యం ముందుకు సాగుతోందని ఉద్ఘాటించారు. ఈ ప్రాంతంలోని వేలాది కరువు పీడిత గ్రామాలకు తాగునీటిని అందించడం కూడా ఆయన దార్శనికత అందించిన ఫలితమేనని ఆమె పేర్కొన్నారు, సత్యసాయి బాబా సందేశాలైన 'అందరినీ ప్రేమించు.. అందరికీ సేవ చేయి', 'ఎల్లప్పుడూ సహాయం చేయి.. ఎప్పుడూ బాధ పెట్టకు' అనేవి శాశ్వతమైనవి, సార్వత్రికమైనవని రాష్ట్రపతి అన్నారు. 'ప్రపంచం మన పాఠశాల.. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు మానవ విలువలు మన పాఠ్యాంశాలు' అని ఆయన నమ్మేవారని పేర్కొన్నారు. ఆయన బోధించిన మానవ విలువలు అన్ని సంస్కృతులకు, అన్ని కాలాలకు సరిపోతాయని అన్నారు, దేశమే ప్రథమం' అనే స్ఫూర్తికి అనుగుణంగా దేశ నిర్మాణం అనేది అన్ని సంస్థల కర్తవ్యం అని రాష్ట్రపతి అన్నారు. ఈ విషయంలో ఆధ్యాత్మిక సంస్థలు ముఖ్యమైన సహకారాన్ని అందించగలని తెలిపారు. ప్రజల జీవితాన్ని మరింత సులభతరం చేసేందుకు భారత ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని.. వీటి ద్వారా ప్రజలు ప్రతిభ, సామర్థ్యాలను దేశాభివృద్ధి కోసం సద్వినియోగం చేసుకునే వీలు ఉంటుందని అన్నారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు అన్ని ధార్మిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలతో సహా ప్రైవేటు రంగం, ప్రజలు సహకారించాలని ఆమె పిలుపునిచ్చారు.దేశంగా మార్చాలనే లక్ష్యాన్ని సాధించటంలో ఇది సహాయపడుతుందని రాష్ట్రపతి అన్నారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# నూనె గింజల ఉత్పత్తి పెంచడమే ప్రభుత్వ ఉద్దేశం

**- జాతీయ నూనె గింజల పథకం ద్వారా వేరుశనగ చిరు సంచులు (మినీ కిట్స్) విత్తన కాయలు పంపిణీ**





**పులివెందుల – సూర్య వాస్తవం, నవంబర్ 22:** పులివెందుల మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ మీటింగ్ హాల్ లో పులివెందుల మండలంలోని కణం పల్లి, చిన్న రంగాపురం, పెద్ద రంగాపురర గ్రామాలలో వేరుశనగ పంట వేసే రైతులను పులివెందుల ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ (ఎఫ్ పి ఓ) ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా గుర్తించి వారిని ప్రోత్సహించే దిశగా వేరుశనగ చిరు సంచులను జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్ మాట్లాడుతూ నూనె గింజల ఉత్పత్తి పెంచడమే జాతీయ నూనె గింజల పథకం ముఖ్య ఉద్దేశం అని ఆ దిశగా రైతులందరినీ ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం ద్వారా వేరుశనగ పండించే రైతులను ప్రోత్సహిస్తూ తద్వారా వారు పండించిన పంటలకు మంచి మార్కెటింగ్ విలువవచ్చే చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అదే విధంగా ప్రస్తుత రబి సీజన్‌కు సంబంధించి పులివెందుల సబ్ డివిజన్ వ్యాప్తంగా వేరుశనగ పంటవేసే రైతులను గుర్తించి తద్వారా ఆయా గ్రామాల రైతులకు ఆధునిక సాగు వ్యవసాయ పద్ధతులను, సస్యరక్షణ పద్ధతులను వివరించారు అదేవిధంగా వేరుశనగ పంట పండించే రైతులకు 50% సబ్సిడీతో క్రిమిసంహారక మందులు ముఖ్యంగా వేప నూనె, జింకు, జిప్సం ఇవ్వడం జరుగుతుందన్నారు కావున రైతులందరూ తప్పనిసరిగా వేరుశనగ పంట సాగు చేసి అధిక దిగుబడి సాధించాలని జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు చంద్రా నాయక్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి కమ్యూనిటీ సస్టైనబుల్ అగ్రికల్చర్ ఎన్జీవో ఆదినారాయణ, జనార్ధన్, ఎఫ్‌పీఓ అంకిరెడ్డి మండల వ్యవసాధికారులు చెన్నారెడ్డి, రమేష్, రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తుల రద్దీపై కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం





**పులివెందుల – సూర్య వాస్తవం, నవంబర్ 22:** అయ్యప్ప దర్శనం వెళ్లే భక్తుల ప్రదీప్ పై కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. శబరిమలకు భక్తుల రద్దీ రోజు రోజుకీ పెరుగుతోంది. రోజుకి 90 వేలమందికి దర్శనం కల్పించాలని ట్రావెన్కోర్ బోర్డ్ నిర్ణయించినప్పటికీ లక్షమందికి దాటి భక్తులు స్వామి దర్శనానికి పోటెత్తుతున్నారు.

ఈ క్రమంలో భక్తుల రద్దీ దృష్ట్యా ట్రావెన్ కోర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. శబరిమల స్పాట్ బుకింగ్స్ 5 వేలకు పరిమితం చేయడంతోపాటు పలు ఆంక్షలు విధించింది. వార్షిక మకరవిళక్కు యాత్ర సీజన్ ప్రారంభమైన తొలిరోజు నుంచే శబరిమలకు భక్తులు భారీగా పోటెత్తారు. యాత్ర మొదలైన మూడు రోజుల్లోనే దాదాపు మూడు లక్షల మందికి పైగా చేరుకోవడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. పంబ నుంచి సన్నిధానం మార్గంలోనూ విపరీతమైన రద్దీ నెలకొంది. లక్షల మంది భక్తులు ఒకేసారి అయ్యప్ప దర్శనం కోసం తరలిరావడంతో క్యూలైన్లు నిండిపోయాయి. అయ్యప్ప దర్శనానికి 16 గంటలకు పైగా సమయం పడుతుండడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

కిలోమీటర్ల మేర క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షిస్తున్న భక్తులకు సరైన ఏర్పాట్లు కూడా చేయలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనూహ్యంగా భక్తులు పోటెత్తడంతో ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు సిబ్బంది, పోలీసులు రద్దీని నియంత్రించలేక పోతున్నారు. ఈ నేపథ్యంలోనే.. శబరిమల భక్తుల రద్దీతో ట్రావెన్ కోర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. స్పాట్ బుకింగ్స్ను 5 వేలకే పరిమితం చేస్తూ ప్రకటన జారీ చేసింది. ఈ నెల 24 వరకు ఐదు వేల వరకే స్పాట్ బుకింగ్స్ ఉంటాయని స్పష్టం చేసింది. స్పాట్ బుకింగ్ టికెట్ల కోసం భారీగా తరలివస్తున్న భక్తులతో పంబ కిక్కిరిసి పోతుండటంతో.. కొత్తగా నీలక్కల్లో కూడా ఏడు స్పాట్ బుకింగ్ కౌంటర్లను ఓపెన్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఒకట్రెండు రోజుల్లోనే సాధారణ పరిస్థితులు నెలకొంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు రోజుల్లోనే దాదాపు మూడు లక్షల మంది అయ్యప్ప దర్శనానికి రావడం. వర్చువల్ క్యూ బుకింగ్ చేసుకున్నవారు బుక్ చేసుకున్న రోజు రాకపోవడం, క్యూలైన్లను తప్పించుకోవడం పరిణామాలు రద్దీకి కారణమవుతున్నాయి.

# బీసీలకు శశి భూషణ్ రెడ్డి క్షమాపణ చెప్పాలి



**పులివెందుల – సూర్య వాస్తవం, నవంబర్ 22:** ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ శశిభూషణ్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని బీసీ నాయకులు కోడి రమణ, కనక గంగాధర్, చెన్నూరు కార్తీక్, నవీన్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్త నాయాలా అని ఒక బిసి ప్రజా ప్రతినిధిని ప్రథమ పౌరుడిని ఉద్దేశించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సరికాదన్నారు. సాక్షాత్తు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ భర్త పరకాల ప్రభాకర్ మీ పార్టీ గెలుపు గురించి దుమ్మెత్తి పోస్తున్నారని, దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదినారాయణరెడ్డి పులివెందుల వాళ్ల గురించి చులకనగా మాట్లాడినప్పుడు నీ ఆక్రోశం ఆవేశం ఏమైపోయిందని ప్రశ్నించారు. బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకుడిని అని గొప్పలు చెప్పుకొనే నువ్వు పులివెందుల ప్రాంతం కోసం ఏం చేశావో చెప్పగలవా అన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి సౌమ్యుడు కాకపోయి ఉంటే అధికారంలో ఉన్న బీజేపీ ఎందుకు అరెస్ట్ చేయలేదన్నారు. అవినాష్ రెడ్డి సౌమ్యుడు కాకపోతే ఆయన గురించి మాట్లాడే ధైర్యం నువ్వు చేయగలవా, అవినాష్ రెడ్డి వ్యక్తిత్వం గురించి నీ ప్రక్కనే ప్రెస్ మీట్‌లో కూర్చున్న వ్యక్తులను అడగాలన్నారు. నోరు ఉంది, అధికారం ఉంది అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది ఉండదన్నారు, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. గతం లో నువ్వు చేసిన కార్యక్రమాల పై మేము నోరు విప్పితే బీజేపీ పార్టీ కూడా నిన్ను చీదరించుకుంటుందని హెచ్చరించారు. పులివెందుల ప్రజల కు ఉపయోగ పడే మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తుంటే నోరు మెదపలేని దద్దమ్మలు మీరే కదా అన్నారు. పులివెందులలో అవినీతి జరిగింది అని చెప్తున్నావు కేంద్ర రాష్ట్రలలో అధికారం లో ఉన్న మీరు ఎందుకు నిరూపించలేక పోతున్నారని ప్రశ్నించారు. బీసీలకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో మీ ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజారెడ్డి వీధి అంగన్వాడీ కేంద్రంపై ఆకస్మిక తనిఖీ

**- నిర్లక్ష్యంపై ఆగ్రహించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**



**పులివెందుల – సూర్య వాస్తవం, నవంబర్ 22:** పులివెందుల పట్టణంలోని రాజారెడ్డి వీధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో 20 మంది పిల్లలు ఉండాల్సిన చోట కేవలం 3 మంది పిల్లలే హాజరైన విషయం వెలుగులోకి వచ్చింది. హాజరు పట్టికను సరిగా నిర్వహించకపోవడం, అంగన్వాడి టీచర్లు మరియు సూపర్వైజర్ విధుల్లో నిర్లక్ష్యం చూపుతూ అందరూ ఒకచోట చేరి ముచ్చట్లు పెట్టుకుంటూ ఉండడం పై ఎమ్మెల్సీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లల పోషణ, విద్య, ఆరోగ్యంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు విరుద్ధంగా ఈ తరహా నిర్లక్ష్యం అంగీకారయోగ్యం కాదని హెచ్చరించారు. విధుల్లో అలక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్సీ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిమెంటు నగర్‌కు తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కోట్ల



**డోన్ – సూర్య వాస్తవం, నవంబర్ 22:** బేతంచెర్ల మండలం సిమెంటు నగర్ గ్రామం గత కొన్ని సంవత్సరాల నుండి ఎదురుచూసిన తాగునీటి పైపులైన్ గత 15 ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న వందలాది కుటుంబాలకు శాశ్వత పరిష్కారాన్ని అందిస్తూన్న, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి స్వయంగా పైపులైన్‌ను ప్రారంభించారు. గ్రామస్తుల సమస్యను ప్రత్యక్షంగా విన్న వెంటనే స్పందించి, అధికారులు పనిచేయించేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యేకి ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మా నీటి సమస్యను ఎట్టకేలకు పరిష్కరించిన మా ఎమ్మెల్యే కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు అని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా 77 వ యన్.సి.సి. దినోత్సవ వేడుకలు

**- సి.టి. ఓ సమూయేలు**



**పులివెందుల – సూర్య వాస్తవం, నవంబర్ 22:** పులివెందుల పట్టణం లోని లయోలా డిగ్రీ కళాశాలలో నేడు 77 వ నేషనల్ క్యాడేట్ కార్ప్స్ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జోజి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వన చిన్నప్ప ఆదేశాల మేరకు కళాశాల యన్.సి.సి సి.టి. ఓ సమూయేలు దినోత్సవ వేడుకలు ఏర్పాటు చేయడం జరిగినది. ప్రిన్సిపాల్ ఫాదర్ జోజి రెడ్డి మాట్లాడుతూ " దేశానికి సేవ చేయాలనే ఆలోచన విద్యార్థులకు ఈ యన్.సి.సి ద్వారా ఏర్పడుతుంది. ప్రథమ చికిత్స, విపత్తులు, అత్యవసర సమయాల్లో యన్.సి.సి పాత్ర చాలా కీలకమైనది. ప్రాణాలకు సైతం సైనికులతో కలిసి ఎన్నో రకాల కార్యక్రమాలలో క్యాడెట్లు తమ సేవలను అందించారు. చదువుతో పాటు సేవా కార్యక్రమాల లో పాల్గొంటూ సేవ చేస్తున్నారు. వీరి కోసం ప్రభుత్వం ప్రత్యేక రిజర్వేషన్ ఏర్పాటు చేసినది. ప్రతి ఒక్క క్యాడెట్ కూడా మన అమరులను, దేశం కోసం పోరాడిన వారిని ఆదర్శంగా తీసుకొని రిజర్వేషన్ ఉపయోగించి చిన్న వయస్సు లోనే గొప్ప స్థాయికి ఎదగాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వన చిన్నప్ప, సి.టి. ఓ సమూయేలు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోదండ రామునికి విశేష పూజలు



**పులివెందుల - సూర్య వాస్తవం, నవంబర్ 22:** పులివెందుల పట్టణ పరిధిలో నగరిగుట్టలో అతి పురాతనమైన కోదండరామస్వామి ఆలయంలో శనివారం రాములవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృతాభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారు పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. పై కార్యక్రమాలు అర్చకులు మురళి స్వామి ఆలయ నిర్వహకులు ప్రతాప్ రెడ్డి చంద్రమోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ మాట్లాడుతూ పులివెందుల పట్టణ పరిధిలో ఎంతో ప్రసిద్ధిగాంచిన పురాతన రామాలయంలో ప్రతి శనివారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించడం జరుగుతోందన్నారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర - సాంకేతిక కళాశాలలో అంతర కళాశాలల క్రీడలు, సాంస్కృతిక సాహిత్య పోటీలు

**పులివెందుల - సూర్య వాస్తవం, నవంబర్ 22:** పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన మొదటి దశ "అంతర కళాశాలల క్రీడలు, ఆటలు, సాంస్కృతిక మరియు సాహిత్య పోటీలు" నవంబరు 24 నుండి 26 వరకు మూడు రోజులపాటు నిర్వహించబడనున్నాయి. ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19 కళాశాలల విద్యార్థి జట్లు పాల్గొనబోతున్నాయి. బాస్కెట్ బాల్, వాలీ బాల్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ వంటి క్రీడలు కళాశాల క్రీడా మైదానాలలో నిర్వహించబడతాయి. ఈ పోటీల నిర్వహణను అధ్యక్షులు డాక్టర్ జి.రామచంద్ర రావు, విద్యార్థి వ్యవహారాల డీన్, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథిగా ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మి దేవి విచ్చేస్తారు. గౌరవ అతిథి అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ ఏ.మణి విచ్చేయనున్నారు. ప్రత్యేక అతిథిగా కడప జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ షేక్ గౌస్ భాషా హాజరుకానున్నారు. ఈ పోటీల సమన్వయాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, యూనివర్సిటీ క్రీడా పరిశీలకుడు డాక్టర్ రవికాంత్ రెడ్డి, కళాశాల పీడి డాక్టర్ రాజశేఖర్ నిర్వహిస్తున్నారు. అదనంగా అధ్యాపకులు మరియు ఇతర సిబ్బంది నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కార్యక్రమానికి 19 కళాశాలలకు చెందిన స్టూడెంట్ యాక్టివిటీ అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు, సహాయక సిబ్బంది హాజరుకానున్నారు.

## ప్రభుత్వ వైద్యశాలకు కుర్చీల వితరణ



**పామిడి - సూర్య వాస్తవం, నవంబర్ 22:** పామిడిలోని ప్రభుత్వ ఆసుపత్రికి శనివారం అనంతపురం జిల్లా కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్ మిత్రబృందం రాయల్ నారాయణ, గౌరవ మల్లికార్జున ఆసుపత్రి కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్, డాక్టర్ శివ కార్తీక్ రెడ్డిలను కలసి 5000రూపాయల విలువ చేసే కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాలతో ఆసుపత్రి అన్నివిధాలా అన్ని సదుపాయలు అందించలని ఉదేశ్యంతో ఆసుపత్రిని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని ఇందుకు సహాయ సహకారాలు అందించిన అందిస్తున్న అందరికి కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం, నవంబర్ 22:** శనివారం నియోజకవర్గ పరిధిలో పలు శుభకార్యాలకు శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. పులివెందులలో పుచ్చ ఉజ్వల రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి మరియు అదే విధంగా లింగాల మండలం గ్రామంలో పాత్రికేయుడు ద్వారకనాథ్ రెడ్డి కుమార్తె మౌనిక వివాహ వేడుకను పురస్కరించుకుని నూతన వధువుకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో పుచ్చ, ద్వారకనాథరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో

## జెండర్ సెన్సిటైజేషన్ అంశంపై అవగాహన






**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, నవంబర్ 22:** అన్నమయ్య జిల్లా, రాయచోటి లోని:శ్రీ సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో శనివారం జెండర్ సెన్సిటైజేషన్ అంశంపై అవగాహన కార్యక్రమం" ను నిర్వహించారు. సమాజంలో లింగ సమానత్వం, మహిళా శక్తీకరణ, భద్రత, నైతిక విలువలు వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థ ఎన్ఎస్ఎస్ విభాగం మరియు మహిళా సెల్ సంయుక్తంగా నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ టి. చైతన్య, ప్రాజెక్ట్ అసోసియేట్ ఉమెన్ స్టడీ సెంటర్, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, విద్యార్థులతో మాట్లాడుతూ, లింగ అసమానతలు ఇంకా చాలాచోట్ల కనిపిస్తున్నాయని, వాటిని తొలగించడానికి విద్యార్థులే ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి తన కుటుంబం, కళాశాల, సమాజంలో సమానత్వ భావనను ఆచరణలో పెట్టినప్పుడు మాత్రమే నిజమైన మార్పు వస్తుందని వివరించారు. విద్యార్థుల్లో సున్నిత భావన పెంపొందించడం ప్రస్తుతం అత్యంత ముఖ్యమైందని చెప్పారు. డాక్టర్ ఉమాదేవి అసోసియేట్ ప్రొఫెసర్ ఉమెన్ స్టడీ సెంటర్ పద్మావతి యూనివర్సిటీ మాట్లాడుతూ మహిళా - పురుషుల పట్ల సమాన గౌరవం, మర్యాద, సానుభూతి వంటి లక్షణాలు సమాజ పురోగతికి పునాదులు అవుతాయని తెలిపారు. జెండర్ బైయస్, హరాస్మెంట్, డిస్క్రిమినేషన్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు జాగ్రత్తగా నిలబడాలని సూచించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి తన ప్రసంగంలో జెండర్ సెన్సిటైజేషన్ యొక్క మానసిక కోణాలను వివరించారు. సామాజిక మాధ్యమాలు, సినిమాలు, కుటుంబ వాతావరణం మన భావజాలాన్ని ప్రభావితం చేస్తాయని, అవగాహన లేనప్పుడు చిన్న చిన్న భావభేదాలే పెద్ద సమస్యలకు దారి తీస్తాయని చెప్పారు. మహిళల పట్ల కావాల్సిన గౌరవం, భద్రత, నైతిక ప్రవర్తన గురించి విద్యార్థుల్లో అవగాహన కలిగించారు. విద్యార్థులు అకాడమిక్‌గా మాత్రమే కాకుండా నీతిగా, విలువలతో కూడిన పౌరులుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా గౌరవం, భద్రతను కాపాడటం ప్రతి ఒక్కరి కర్తవ్యమని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే. రెడ్డయ్య మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో బాధ్యతను పెంచుతాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, ఉమెన్ స్టడీ సెంటర్ డాక్టర్ ఇంద్రాణి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవినాష్ రెడ్డి ఎంత సౌమ్యుడో ప్రజలందరికీ తెలుసు

**- బీజేపీ నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలి**
**- వైసీపీ పులివెందుల నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ రామ్ లక్ష్మణ్ రెడ్డి**




**పులివెందుల - సూర్య వాస్తవం, నవంబర్ 22:** వైయస్ అవినాష్ రెడ్డి ఎంత సౌమ్యుడో జిల్లా ప్రజలందరికీ తెలుసు అని బిజెపి నాయకులు శశిభూషణ్ రెడ్డి అసత్య ఆరోపణలు మానుకోవాలని వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ రామ్ లక్ష్మణ్ రెడ్డి రాఘవేంద్ర రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి నాయకులు గొప్పల కోసం లేనిపోని మాటలు మాట్లాడుతున్నారని వారన్నారు. ప్రజాస్వామ్యం గురించి ఎవరైనా మాట్లాడొచ్చని అది మీకు తెలియకుంటే ఎవరినైనా అడిగి కనుక్కోవాలి అన్నారు. నోరు ఉందని ఏది పడితే అది మాట్లాడడం కాదు సరికాదు కళ్ళు తెరిచి చూస్తే అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరిని ఎవరైనా విమర్శించే హక్కు ఉందన్నారు. బిజెపి నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు. ఎవరు దోచుకుంటున్నారో ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారన్నారు. అవినాష్ రెడ్డి క్రూరుడు అయి ఉంటే జడ్పిటిసి ఎన్నికలు మీరు గెలిచే వారే కాదన్నారు. అభివృద్ధి జరిగిందో లేదో మీకు కనిపించలేదా, ఎవరి గురించి ఎవరు ఏమి మాట్లాడు కుంటున్నారో బయటకొచ్చి తిరిగితే అర్థమవు తుందన్నారు. అసత్య ప్రచారాలు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సుబ్బయ్య, భాగ్యరాజ్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు మృతికి సంతాపం



**నంబుల పూలకుంట - సూర్య వాస్తవం, నవంబర్ 22:** మండల పరిధిలోని నల్లగుట్ట పల్లి తండాలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ మరణించిన తనూజా కు ఎస్ టి యు ఆధ్వర్యంలో మండల వనరుల కేంద్రం నందు సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ ఉపాధ్యాయులు మరణించిన ఉపాధ్యాయినికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి ఎంఈఓ సుబ్బిరెడ్డి ప్రధానో పాధ్యాయులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఉపాధ్యాయుని మన నుండి దూరం కావడం బాధాకరమన్నారు. వృత్తి యందు నిబద్ధతతో పనిచేసే ఒక మంచి ఉపాధ్యాయిని అర్ధాంతరంగా తనువు చాలించడం విషాదకర మన్నారు. సుదీర్ఘ కాలం పాటు మండలంలో పలు పాఠశాలలలో పనిచేసే పిల్లల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుని పాటుపడిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు మండల అధ్యక్షులు ధనుంజయ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జవహర్, జిల్లా కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, వీర మహేశ్వర, ఆంజనేయులు, సందీప్, శివయ్య, వెంకట్రామిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కాసిం సాహెబ్, రెడ్డప్ప, రామ్మోహన్, స్రవంతి, శ్రీవాణి, జ్యోతి ,వనజ, అయేషా, సాయిలీల పాల్గొన్నారు.

## ఎస్‌టీయూలో ఏజీసీడీవోకు ఘన సన్మానం



**నంబుల పూలకుంట - సూర్య వాస్తవం, నవంబర్ 22:** నూతనంగా ఏజీ సి డి ఓ గా ఎన్నిక కాబడిన అనిత ని స్థానిక కేజీబీవీ నందు ఎస్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తనకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పేద పిల్లల విద్యాభివృద్ధికి పాటుపడాలని, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారానికి చొరవ చూపాలని తెలిపారు. వృత్తి యందు నిబద్ధతగా ఉంటూ కేజీబీవీల అభివృద్ధికి అకుంటిత దీక్షతో పనిచేసి మంచి పేరు సంపాదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ రెహనా, ఎస్ టి యు మండల అధ్యక్షులు ధనుంజయ రెడ్డి, శివయ్య, సందీప్, మాధవాచారి, రామ్మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్‌జీఎస్‌పై గ్రామ సభలు




**పామిడి - సూర్య వాస్తవం, నవంబర్ 22:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై గ్రామసభలో ఈ కేవైసీ కొత్త జాబ్ కార్డ్స్ కొరకు మరియు పనుల. కల్పన సంబంధించి ఏపీవో, శనివారం రోజున అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు,సచివాలయ ఉద్యోగులు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై గ్రామసభ ని సిబ్బంది, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, ఉపాధి శ్రామికులు పాల్గొనడం జరిగింది.



## గురుకుల పాఠశాల విద్యార్థి పి.సుసన్న మాక్ అసెంబ్లీకి ఎంపిక



**డోన్ - సూర్య వాస్తవం, నవంబర్ 22 :** డోన్ మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల 8వ తరగతి విద్యార్థిని పీ. సుసన్న రాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీకి ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 175 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయన్నారు. నియోజక వర్గానికి ఒక్కొక్కరి చొప్పున ఎంపిక చేయగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల పి సుసన్న ఎంపిక కావడం హర్షనీయమన్నారు. 26 వ తేదీన అమరావతిలో మాక్ అసెంబ్లీ నిర్వహించే కార్యక్రమంలో సుసన్న పాల్గొంటారని వెల్లడించారు. దీంతో ప్రిన్సిపాల్ ఎం ఈ.గీత, వైస్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, సిబ్బంది విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ రాష్ట్రస్థాయిలో వెలుగొందుతుందన్నారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. భవిష్యత్‌లో జాతీయ స్థాయిలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఉపాధ్యాయుని బృందం పద్మావతి, సుస్మిత, ఆర్.ఆదిలక్ష్మి ప్రభావతి, జ్యోతి, రాధిక, ఇందిరమ్మ, స్వరూపలు విద్యార్థిని సుసన్నని అభినందించి విజయంపై ప్రశంసలు కురిపించారు.

## అంబా భవాని 24వ వార్షికోత్సవం



**పామిడి - సూర్యవాస్తవం, నవంబర్ 22:** పామిడి పట్టణంలోని బీసీ కాలనీ యందు భావసార క్షత్రియులు నిర్మించిన దేవాలయంలో వెలసిన అంబా భవాని 24వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు బావ సారక్షత్రియ సేవాసమాజ్ కమిటీ, ప్రధాన పురోహితుడు మహాదేవయ్య శాస్త్రి, నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొలిచిన వారికి కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే మాతగా పేరొందిన దేవతకు, 25వ తేదీ మంగళవారం వేకువ జాము నుండి అభిషేకాలు కుంకుమార్చన విశేష పూజలు నిర్వహిస్తామని, రాత్రి 7:30 కు సామూహిక కుంకుమార్చన, ఊయల సేవ, 8:30 నిమిషాలకు మహా మంగళహారతి తదుపరి తీర్థ ప్రసాదాలు వినియోగం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి అనుగ్రహమునకు పాత్రులు కావాలన్నారు.

# క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ప్రభుత్వం కృషి

## - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి






**పులివెందుల - సూర్య వాస్తవం, నవంబర్ 22:** పులివెందుల పట్టణంలోని వైఎస్ఆర్ ఇండోర్ స్టేడియంలో, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఎస్‌జిఎఫ్, కడప, పులివెందుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 69 వ ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్ 2025 - 26, సాఫ్ట్‌బాల్ అండర్ - 14 (బాయ్స్, గర్ల్స్) పోటీలను శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ మూడు రోజుల రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 13 జిల్లాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన అండర్ - 14 క్రీడాకారులు పాల్గొనడం విశేషం. క్రీడా స్ఫూర్తి, జట్టు భావన, ప్రతిభతో ఈ పోటీలు రాష్ట్ర స్థాయి క్రీడలకు మరింత ప్రాధాన్యం చేకూరుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ఈ స్థాయి రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ పులివెందులలో జరుగుతుండడం ఎంతో ఆనందదాయకం. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. కొత్త స్పోర్ట్స్ పాలసీతో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. క్రీడలలో ప్రతిభ ఆధారంగా ఎటువంటి రాత పరీక్షలు లేకుండా ఉద్యోగాలు ఇవ్వడం దేశంలో ఎక్కడా లేని చారిత్రాత్మక నిర్ణయం. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలో 450 మంది వ్యాయామ ఉపాధ్యాయులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పించడం గర్వకారణం" అని పేర్కొన్నారు. నారా లోకేష్ నాయకత్వంలో క్రీడాకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రాధాన్యత ఇస్తోంది. మీరు అందరూ శ్రమించి, రాష్ట్రం తరఫున జాతీయస్థాయిలో ప్రదర్శన కనబరిచి ఆంధ్రప్రదేశ్‌కు నామప్రతిష్ఠలు తీసుకురావాలి" అని క్రీడాకారులను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లు నిర్వహించేందుకు ప్రభుత్వం విడుదల చేసే నిధులను పెంచించేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. ఎస్ జి ఎఫ్ నిర్వాహకుల కృషిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి, విక్టర్ ఇమ్మానుయేల్, శివ శంకర్ రెడ్డి, ఎం ప్రవీణ్ కిరణ్, విజయ ప్రసాద్‌రెడ్డి, కొండా రెడ్డి , రామాంజనేయులు, ఎంఈఓ రామానాయుడు, వేముల ఎంఈఓ రామచంద్రారెడ్డి, అంగడి నాగేంద్ర పాల్గొన్నారు.

# అరటిలో నాణ్యమైన గెలల దిగుబడికి సూచనలు

## - నల్లపురెడ్డి గ్రామంలో క్షేత్ర సందర్శన





**పులివెందుల - సూర్య వాస్తవం, నవంబర్ 22:** అరటిలో పండు పరిమాణం మరియు నాణ్యత పెంచుటకు గెలలలోని ఆఖరి హస్తం విచ్చుకున్న 5వ రోజు మరియు 15వ రోజును సల్ఫేట్ ఆఫ్ పొటాష్ 5గ్ర ఒక లీటరు నీటిలో కలిపి గెలలపై పిచికారి చేయాలి. దీనితో పాటు 2% రంధ్రాలు చేసిన తెల్లని పారదర్శక పాలిథీన్ సంచులను గెలలకు తొడగటం వలన పండ్ల యొక్క పరిమాణం పెరిగి లేత ఆకుపచ్చ రంగులో ఆకర్షనీయంగా తయారయి నాణ్యమైన పండ్లు పొందుట వలన విదేశాలకి ఎగుమతి చేయుటకు అనుకూలంగా ఉంటాయి. అరటి ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ పథకంలో భాగంగా నాణ్యతా ప్రమాణాలు పెంచుతూ ఎగుమతీ చేసుకొనే విధంగా ఉద్యాన శాఖ వారు పెద్ద ఎత్తున రాయితీ ఇవ్వడం జరుగుతుంది. ఒక హెక్టారుకు గాను యూనిట్ ధర 55,000/- గా నిర్ణయించడం జరిగినది. ఇందులో 50% రాయితీతో అనగా రూ.25,500 రాయితీ . అరటి గెలలకు పాలితీన్ తొడుగులు వేసుకున్నట్లయితే వారికి రూ.25000 హెక్టారుకు రాయితీ ఇవ్వడం జరుగుతుంది ఈస్ట్ కడప జిల్లా లోని అరటి రైతులు పథకం సద్వి నియోగం చేసుకొని అరటిని మంచి ధరకు మార్కెటింగ్ చేపుకోవలని జిల్లా ఉద్యాన అధికారి జి.సతీష్ గారు తెలియ చేసారు. ఔత్సహిక అరటి రైతులు ముందుకొస్తే శిక్షగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారని తెలియచేసారు. అనంతరం నల్లపురెడ్డిపల్లిలో అరటి తోటలు పరిశీలించారు.

# కేబుల్ దొంగలు అరెస్ట్

## - వ్యసనాలకు బానిస అయ్యే దొంగతనాలు - రూ 2,85,000 ల కాపర్ వైరు స్వాధీనం




**పులివెందుల - సూర్య వాస్తవం, నవంబర్ 22:** రైతుల పొలాల్లో కేబుల్ వైర్ ను కత్తిరించి, షెడ్డు పగలకొట్టి అందులోని కేబుల్ వైర్ ను, ట్రాన్స్ఫార్మర్ లను పగులగొట్టి అందులోని కాపర్ వైర్ ను దొంలించిన కేసుల్లో ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు డి.ఎస్.పి మురళి నాయక్ తెలిపారు. శనివారం డిఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రానికి చెందిన జాఫర్ షరీఫ్, హరూన్ రషీద్, సత్యసాయి జిల్లా కొత్తచెరువు కు చెందిన సురేంద్ర లు డ్రైవర్లుగా ఉంటూ వ్యసనాలకు బానిసలై డబ్బు సంపాదించేందుకు కేబుల్ వైర్ చోరీలకు పాల్పడే వారన్నారు. తోటల వద్ద కాపర్ వైర్లు,అలాగే ట్రాన్స్ఫారం ను ధ్వంసం చేసి వాటిలో ఉన్న కాపర్ వైర్లను దొంగలించే వారన్నారు. వీరిపై తొండూరు, సింహాద్రిపురం,లింగాల పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు కావడం జరిగిందని అయన తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన ఎస్సై అనిల్ కుమార్ లింగాల మండలం అంబకపల్లె గ్రామ సమీపంలోని వైయస్సార్ విగ్రహం వద్ద గల మురారిచింతల క్రాస్ రోడ్, పులివెందుల ముదిగుబ్బ మెయిన్ రోడ్డు వద్ద జాఫర్ షరీఫ్, హరూన్ రషీద్ అదుపులోకి తీసుకొని విచారించగా కేబుల్ వైర్లు చోరీ చేసినట్లు వారు ఒప్పుకోవడంతో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. సురేంద్ర తప్పించుకొని పారిపోయినట్లు డి.ఎస్.పి తెలియజేశారు. కేబుల్ వైర్ దొంగలను చాకచక్యంగా పట్టుకున్న సీఐ వెంకటరమణ ఎస్సై అనిల్ కుమార్ ను డి.ఎస్.పి అభినందించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల రూరల్ సీఐ వెంకటరమణ, లింగాల ఎస్ఐ అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# గ్రామాల్ని ఆదర్శంగా మలచే దిశగా కృషి చేయాలి

**- ఎంపీడీవో సురేష్ బాబు**

**- సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై మేనకూరులో అవగాహన శిక్షణ**

**- మేనకూరులో నిర్వహించిన క్లీన్, గ్రీన్ శిక్షణలో కార్యదర్శి యం.గోపాల్ కీలక సూచనలు**





**నాయుడుపేట - సూర్య వాస్తవం, నవంబర్ 22:** స్థానిక సుస్థిరాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో పనిచేయాలని నాయుడుపేట ఎంపీడీవో కె. సురేష్ బాబు సూచించారు. నాయుడుపేట మండలంలోని మేనకూరు పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, థీమ్ -5, క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు పరస్పర సహకారంతో పనిచేస్తే మాత్రమే గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాయని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యం. గోపాల్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, పచ్చదనం వంటి అంశాల అమలులో మేనకూరు పంచాయతీ సాధించిన పురోగతిని వివరిస్తూ, ప్రతి గ్రామంలో ఇలాంటి సమన్వయంతో పనిచేస్తే సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సులభంగా సాధ్యమవుతాయని తెలిపారు. గ్రామాల్లో చెత్త నిర్వహణ, శుద్ధమైన తాగునీటి సరఫరా, మౌలిక వసతుల మెరుగుదల వంటి కార్యక్రమాలను కార్యాచరణ ప్రణాళికలతో ముందుకు తీసుకెళ్లాలని యం. గోపాల్ అధికారులు, సిబ్బందికి సూచించారు. స్థానిక సంస్థల అభివృద్ధిలో గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్ల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు చేరువ చేసే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని ఎంపీడీవో స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయుడుపేట డిప్యూటీ ఎండిఓ భువనేశ్వర్ శర్మ, కార్యదర్శులు ఎం. గోపాల్, కె. గోవిందయ్య, మేనకూరు సర్పంచ్ కె. సురేష్, ఉపసర్పంచ్ ఏ. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల ఖాతాల్లోకి పి.యం కిసాన్, అన్నదాతా సుఖీభవ నిధులు

**- పి.యం. మోడీ, సి.యం. చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన రైతన్నలు...!**



**గాండ్లపెంట - సూర్య వాస్తవం, నవంబర్ 22:** మండలంలోని పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ చెప్పిన సమయానికి ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లోకి పి.యం. కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులు జమ కావడంతో రైతన్న ముఖంలో సంతోషం, గుండెల్లో ధైర్యం కనిపిస్తోందని, రైతన్న సంక్షేమం కొరకు ఎన్డియే కూటమి ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు చేస్తోందని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సామాల కేశవరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి షేక్బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సామాల కేశవరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ సమివుల్లా...! సమివుల్లా అన్నారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి గారు మాట్లాడుతూ కొన్ని టెక్నికల్ సమస్యలతో కొద్దిమంది రైతులకు పి.యం. కిసాన్, అన్నదాతా సుఖీభవ నిధులు జమకాలేదని, అలాంటి వారు ఏమి చేయాలనే సూచనలను వివరించారు. 1. పి.యం. కిసాన్ పూర్తి చేసుకోకపోవడం, 2. రైతు పట్టాదారు పాసుబుక్ కు ఆధార్ లింక్ లేకపోవడం, 3. రైతు బ్యాంక్ ఖాతా ఆధార్ తో అనుసంధానం కాకపోవడం, 4.భర్త లేదా భార్య ఇద్దరిలో ఎవరో ఒకరు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతూ మరణిస్తే, వారి నామిని పొలాన్ని వారి పేరుమీద మార్చుకొని అప్లై చేసుకొంటే వారికి పథకం వర్తిస్తుంది. మరిన్ని వివరాలకు సచివాలయంలోని అగ్రికల్చర్ అసిస్టెంట్ లేదా మండలలోని అగ్రికల్చర్ ఆఫీసర్ దృష్టికి మీ సమస్యను తీసుకెళ్తే వారు పరిష్కరిస్తారని అన్నారు.

## దాతల దాతృత్వం

# వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం



**గోరంట్ల - సూర్య వాస్తవం, నవంబర్ 22:** నేత కార్మికుని భార్య అనారోగ్యం బారిన పడి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో ఆపరేషన్ చేయించాలని వైద్యులు సూచించడంతో చేతిలో చెల్లి గవ్వలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేత కార్మికునికి నేనున్నానంటూ దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందిస్తున్నారు, ఈ సందర్భంగా గోరంట్ల పట్టణానికి చెందిన 4 వ వార్డు లో నివాసం ఉంటున్న నేత కార్మికుడు మహబూబ్ బాషా భార్య ముఖీమా అనారోగ్య కారణాల వలన బాధపడుతుండగా అత్యవసర చికిత్స కొరకు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు నిమ్మల శ్రీధర్ ని ఆశ్రయించారు, తక్షణమే స్పందించి అందుబాటులో ఉన్న పార్టీ నాయకులతో చర్చించి ఆకుటుంబానికి ఆర్థిక సాయం అందించారు, నిమ్మల శ్రీధర్, మరియు యర్రయ్యగారి పల్లి నీలకంఠ రెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ నబీ రసూల్, మైనారిటీ నాయకులు కలీం ఖాన్ తో పాటు ఇతర ముస్లిం సోదరులు కలిసి ? 52,000/- (యాభై రెండు వేల రూపాయలు) అందజేశారు,ఈకార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు నిమ్మల శ్రీధర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యర్రయ్యగారి పల్లి నీలకంఠ రెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ నబీ రసూల్, యూనిట్ ఇంచార్జ్ కలీం ఖాన్, మామిడికాయల హరిప్రసాద్, కురుమాల నరేంద్ర, ముస్లిం మైనారిటీలు పాల్గొన్నారు.

## రెవెన్యూ మంత్రిని కలిసిన బీసీ నాయకుడు కోటగుంట్ల రవిశంకర్



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, నవంబర్ 22:** ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగానీ సత్యప్రసాద్ ను వీరబల్లి మండలం బీసీ నాయకుడు కోటగుండ్ల రవిశంకర్ శనివారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా బీసీ నాయకుడు రెవెన్యూ మంత్రికి వివరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం నిలిపివేసిన ఫ్రీ హోల్డ్ పై పేద రైతులు అదేవిధంగా వారి వద్ద నుంచి కొనుగోలు చేసిన రియల్టర్లు పలు విధాలుగా ప్రభుత్వంపై ఆరోపణ చేస్తున్నారని ఈ విషయాన్ని ఎంత తొందరగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఫ్రీ హోల్డ్ పై స్పష్టత ఇచ్చినట్లయితే ప్రభుత్వానికి కూడా అటు ఆదాయంతో పాటు మంచి పేరు ఉంటుందన్న మాటలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు దీంతో మంత్రి బిసి నాయకుడికి హామీ ఇస్తూ ప్రస్తుతం అధిష్టానం అదే పనిలో ఉందని త్వరలోనే ఫ్రీ హోల్డ్ పై సమాచారం ప్రకటన చేస్తారన్న సమాధానం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు అంతే కాకుండా పలు రెవిన్యూ కార్యాలయాల్లో రైతులను తిప్పుకుంటూ పనులు చేయకుండా చేతులు దులుపుకుంటూ పేద, సాదా ప్రజలను రైతులను కాలరిగేలా చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

## నూతన గృహప్రవేశంలో తులసిరెడ్డి సతీష్ రెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం, నవంబర్ 22:** పులివెందుల పట్టణానికి చెందిన పుచ్చ ఉజ్వల్ రెడ్డి , పుచ్చ వరలక్ష్మి దంపతులు శనివారం పులివెందులలో మైత్రి లేఔట్ లో నూతన గృహంలో ప్రవేశించారు. ఉజ్వల్ రెడ్డి దంపతులు సత్యనారాయణ వ్రతం నిర్వహించారు . సాంప్రదాయ పద్ధతిలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రఘునాథరెడ్డి, షబ్బీర్, అమర్నాథ్ రెడ్డి, ఐచర్ రమణ ,చప్పిడి గంగాధర, హేమాద్రి రెడ్డి, మైసూరా రెడ్డి ,భాస్కర్ రెడ్డి ,రమణారెడ్డి తదితర వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



## కేంద్రియ విశ్వ విద్యాలయంలో గ్రాండ్ పేరెంట్స్ డే



**గోరంట్ల - సూర్య వాస్తవం, నవంబర్ 22:** గోరంట్ల మండలంలోని పాలసముద్రం వద్ద గల నాసిన్ అకాడమీలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ప్రిన్సిపాల్ కృష్ణ రావు ఆధ్వర్యంలో గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా నాసిన్ సి పి డబ్ల్యూ డి ఫ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు, ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు అనంతరం కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసి తక్కువ కాలంలోనే మంచి స్పందన రావడం విద్యార్థులలో నైపుణ్యత పెరగడం, జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు, అదేవిధంగా తల్లిదండ్రులు కాకుండా గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయదలచి, వారికి కూడా వయసులో పెద్దవారిని ఎంపిక చేసి వారికి పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి సన్మాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు, కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి సౌకర్యాలను అందించడం జరుగుతుందని తెలిపారు.

# భారత ఉప రాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్‌కు ఘనస్వాగతం

**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, నవంబర్ 22, సూర్యవాస్తవం:** భారత ఉప రాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, హిందూపురం ఎంపీ బికే. పార్థసారథి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, 13వ జాతీయ నెహ్రూ యువ కేంద్రం వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, డిఐజి షిమోషీ, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్, తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.









## రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఘనస్వాగతం



**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, నవంబర్ 22, సూర్యవాస్తవం:**
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాల లో పాల్గొనేందుకు శనివారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేరుకున్నారు, ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా విచ్చేశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, హిందూపురం ఎంపీ బికే. పార్థసారథి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, 13వ నెహ్రూ యువ కేంద్రం జాతీయ వైస్ చైర్మన్, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, సీసీఎల్ఏ స్పెషల్ సిఎస్ జయలక్ష్మి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, డిఐజి షిమోషీ, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా బీజేపీ అధ్యక్షులు జిఎం శేఖర్ తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.






Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## పందులను వారం రోజుల్లో వేరే ప్రాంతాలకు తరలించాలి

**- మున్సిపల్ కమిషనర్ రాముడు**



**పులివెందుల – సూర్య వాస్తవం, నవంబర్ 22:** పులివెందుల పట్టణ పరిధిలో పందుల నిర్వాహకులు వారం రోజుల్లో వేరే ప్రాంతాలకు పందులను పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ రాముడు అందించిన సమాచారం మేరకు మున్సిపాలిటీ పరిధిలో పందుల సంచారం ఎక్కువగా ఉండడం వలన ప్రజ్జు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల నుండి, ప్రజాప్రతినిధుల నుండి అనేక ఫిర్యాదులు అందినందున పందుల సంచారం వలన ప్రజలకు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజా ఆరోగ్య భద్రత దృష్టిలో ఉంచుకొని పందులను వారం రోజుల లోపల పట్టణమునకు దూరముగా తరలించాలని చట్ట పరిధిలో తగు చర్యలు తీసుకొనబడును తెలియజేశారు.

## పట్టభద్రులకు పట్టాలు అందచేసిన ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

**- స్నాతకోత్సవంలో పాల్గొన్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్**



**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, నవంబర్ 22, సూర్యవాస్తవం:** శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థను అద్భుతంగా తీర్చిదిద్దారని స్నాతకోత్సవంలో పాల్గొన్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు, ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థలో పట్టభద్రులైన వారికి పట్టాలు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల మీదుగా అందజేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2047 నాటికి భారత దేశం నెంబర్-1 స్థానంలో ఉంటుందన్నారు,పట్టభద్రులుగా పట్టాలు పుచ్చుకున్న విద్యార్థులు ఆ అభివృద్ధిలో భాగస్వాములు కాబోతున్నారన్నారు, గత మూడు రోజుల్లో దేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న వారు జయంత్యుత్సవాల్లో పాల్గొన్నారు.సత్యసాయి బాబా ఎంతటి శక్తిమంతులనేది దీని ద్వారా అర్థమవుతుందన్నారు, రాజకీయాల్లోకి రావాలని మంత్రి లోకేష్ చెప్పినప్పుడు విద్యార్థుల నుంచి మంచి స్పందన కన్పించింది... దీని బట్టి విద్యార్థులు భవిష్యత్ లీడర్లుగా మారతారని ఆశిస్తున్నానన్నారు, కలలో కూడా ఊహించనంతటి గొప్ప సమాజాన్ని రూపొందించగలరనే నమ్మకం ఇక్కడున్న విద్యార్థులను చూస్తే కలుగుతోందన్నారు, ఏ యూనివర్శిటీలోనూ కన్పించినంతటి క్రమశిక్షణ, నిబద్ధత శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థలో కన్పిస్తుందన్నారు,

కాన్వొకేషన్ లో క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులు నేల మీద కూర్చోవడం ఎక్కడా చూడలేదన్నారు,పట్టా పుచ్చుకున్న విద్యార్థులకు... యంగ్ మైండ్స్ తయారు చేసిన ఈ సంస్థకు అభినందనలు తెలిపారు, ఉచితంగా ఇంత పెద్ద ఎత్తున విద్యను అందివ్వడం గొప్ప విషయం అన్నారు, ప్రపంచం చెప్పేది భారత దేశం వింటుందనేది పాత మాట... భారత దేశం చెప్పేది ప్రపంచం వింటోందనేది కొత్త మాట దేశాన్ని ఈ స్థాయికి తీసుకెళ్లడంలో ప్రధాని నరేంద్ర మోదీ పాత్ర కీలకమైనదన్నారు,ఇన్నోవేషన్లకు కేంద్రంగా సుస్థిరాభివృద్ధికి ప్రతిరూపంగా భారత దేశాన్ని ప్రధాని తీర్చిదిద్దారు.

ఎంత మందిని గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దామనేది ముఖ్యం కాదు... ఎంత మంది మంచి పౌరులుగా తీర్చిద్దామనే కోణంలో ఈ సంస్థను నడపడం సంతోషాన్ని స్తోందన్నారు,

సత్యసాయి బాబా సూత్రాలను దేశ విదేశాలకు తీసుకెళ్లడానికి ఇక్కడ చదువుకున్న విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు అన్నారు, రీసెర్చ్ రంగానికి ఎక్కువ నిధులు వినియోగించా లన్నారు, అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి.కోవిడ్ కు టీకాలను కనుగొంది మన భారత దేశమే... దీన్ని మన దేశంతో పాటు... వివిధ దేశాలకు ఫ్రీగా ఇవ్వడమనేది నరేంద్ర మోదీ అచీవ్మెంట్. పాదాలకు నమస్కారం చేయడం మన సంస్కృతి, కానీ విదేశాల్లో ఈ సంప్రదాయం లేదన్నారు, కానీ నరేంద్ర మోదీ ఓ దేశానికి వెళ్లినప్పుడు ఆ దేశ ప్రెసిడెంట్ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ కాళ్లకు నమస్కారం పెట్టారు. ఇది నాకు చాలా ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు,100కు పైగా దేశాలకు కోవిడ్ టీకాలను మన దేశం ఉచితంగా పంపిణీ చేసిందన్నారు,అందుకే పాదాభివందనం చేశానని ఆ దేశ ప్రెసిడెంట్ చెప్పారు, భారత మాత శక్తిమంతమైనదే కాదు. దయగలిగినది కూడా... దయతో లేకుంటే... ఎంత శక్తి ఉన్నా నిరర్థకమే. విదేశాల్లో కూడా కొన్ని టీకాలు తయారు చేశారు... కానీ వారు ఎక్కువ ధరకు 7500 డాలర్లకు అమ్మాలని భావించారు... కానీ ప్రధాని మోదీ ఏనాడూ కోవిడ్ టీకాలను అమ్మాలని అనుకోలేదు... అందుకే ప్రధాని మోదీ ఇవాళ గ్లోబల్ లీడర్ గా ఎదిగారు.ప్రపంచ ఆర్థిక శక్తిగా నాలుగో స్థానంలో భారత దేశం నిలిచిందన్నారు,

ధునిక విధానాలను పాటించాలనీ, సంప్రదాయాలను పాటించాలన్నారు,మన కోసం మనం బతకడంతో పాటు... ఇతరుల గురించి బతకడమనేది ఉత్తమ విధానం అన్నారు,

డ్రగ్స్ ఇప్పుడు అతి పెద్ద సవాలుగా మారిందన్నారు, నో టూ డ్రగ్స్ అంటురీ పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలన్నారు.

## మహర్షి దయానంద గురుకుల పాఠశాలలో

# ఘనంగా సత్య సాయి జయంతోత్సవాలు



**గుత్తి – సూర్య వాస్తవం, నవంబర్ 22:** గుత్తి పట్టణంలోని మహర్షి దయానంద గురుకులం మరి యు మహర్షి విద్యా వికాస్ పాఠశాలల్లో కరస్పాండెంట్ వేదమూర్తి,టీ.విద్యాసాగర్, మరియు మహర్షి విద్య వికాస్ ప్రెసిడెంట్ శశికళ ఆధ్వర్యంలో మహర్షి విద్యా వికాస్ పాఠశాల హెచ్ఎం జ్యోత్స్న,మహర్షి దయా నంద గురుకులం పాఠశాల హెచ్ ఎం రఫీక్ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముందుగా సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాలవే సి నివాళులర్పించి ప్రత్యేక పూజ లు చేశారు.అనంతరం చిల్డ్రన్స్ డే ని పురస్కరించుకొని చిల్డ్రన్స్ డే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహర్షి విద్యా వికాస్ మరియు మహర్షి దయానంద గురుకులంలో ఈ నెల 17 నుంచి 22 వరకు సత్య సాయి బాబా శతజయంతి వారో త్సవాలను ఘనంగా నిర్వహిం చామన్నారు.మానవ సేవయే మా ధవ సేవ అనే స్ఫూర్తిని ప్ర పంచానికి చాటిన భగవాన్ స త్యసాయి బాబా శత జయంతి వేడుకలను మా పాఠశాలలో జర గడం చాలా ఆనందదాయకం అ న్నారు.ప్రపంచానికి ఆధ్యాత్మికత ను, సేవాభావాన్ని పెంపొందించి, సమాజ సేవ,ఆధ్యాత్మిక మేల్కొ లుపు కోసం ఆయన తలపెట్టిన కార్యక్రమాలు తరతరాలకు మార్గ దర్శకంగా ఉంటాయి. ఆయన మన మధ్య వ్యక్తిగతంగా లేకపో వ చ్చు,కానీ ఆయన స్ఫూర్తి మనం దరికీ మార్గనిర్దేశం చేస్తూనే ఉం టుందని విద్యార్థులకు సూచించా రు.ప్రతిరోజు విద్యార్థులతో సత్య సాయి బాబా చేసిన బోధనలను పాటించారు. విద్యార్థులు వేసిన సత్యసాయిబాబా వేషధారణ ఎం తగానో ఆకట్టుకున్నా యి.పాఠశా లలో విద్యార్థులు పలు సాంస్కృ తిక కార్యక్రమాలు ను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో మహర్షి విద్యా వికాస్, మ రియు మహర్షి దయానంద గురు కులం పాఠశాల కరెస్పాండెంట్ వే దమూర్తి, టీ.విద్యాసాగర్, మహ ర్షి విద్యా వికాస్ పాఠశాల ప్రెసి డెంట్ శశికళ, హెచ్ఎం జ్యోత్స్న, హెచ్ఎం రఫీక్, పాఠశాల ఉపా ధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రపంచ వారసత్వ వారోత్సవాల్లో

## గుత్తి లోని వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కోట సంరక్షణ సమితి

**- వ్యవస్థాపక అధ్యక్షుడు చౌదరి విజయభాస్కర్**



**గుత్తిసూర్య – సూర్య వాస్తవం, నవంబర్ 22:** గుత్తి లోప్రపంచ వారసత్వ వారోత్సవాల సందర్భంగా గుత్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యాయ సం ఘం నాయకులు శంకర్, జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీధర్ గౌడ్, సా మాజిక కార్యకర్త శ్రీధర్ గుత్తిలోని మాల్టస్ స్మిత్ ఎయిడెడ్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసిద్ధ గుత్తి ప్రాంతంలోని పురాతన దేవాలయాలను, పురాతన కట్టడాలను సంరక్ష ణ దిశగా తీసుకొని పోవాల ని పిలుపునిచ్చారు. మాల్టస్ స్మిత్ హైస్కూల్ దాదాపుగా 250 సంవత్సరాలుగా బ్రిటి ష్ వారి ప్రస్థానం కొనసాగించి ఇప్పటికి చెక్కుచెదరక అ ద్భుతమైన రీతిలో ఉన్న ఈ పురాతన కట్టడము ఇప్పటి తరం వారు భావితరాల వారు గుర్తు పెట్టుకోవాలని,అ లాగే ఇలాంటి వాటిని సంరక్షణకు కావలసిన బాధ్య తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. సంరక్షణ సమితి అధ్యక్షులు, మాల్టస్ స్మిత్ ఎయిడెడ్ హైస్కూల్ కో అప్టెడ్ మెంబెర్,గుత్తి జంక్షన్ అ భివృద్ధి కమిటీ సభ్యులు వి జయభాస్కర్ మాట్లాడుతూ గుత్తి ప్రాంతంలో ఉన్న పురా తన కట్టడాలను సంరక్షించి భావి తరాల వారికి అందజే సే బాధ్యతను ప్రతి గుత్తి పౌ రుడు తీసుకోవాలని తెలియ జేసారు. వాక ర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రతిరోజు అంగనవాడి కేంద్రానికి పంపాలి

**కదిరి – సూర్య వాస్తవం, నవంబర్ 22:** ప్రతిరోజు తప్పనిసరిగా పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి సెక్టర్ సూపర్వైజర్ జయశ్రీ పేర్కొన్నారు. మోటుకుపల్లి సచివాలయంలో అర్లీ చైల్డ్హుడ్ కేర్ఎడ్యుకేషన్ పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ జయశ్రీ , అలాగే అంగన్వాడి కార్యకర్తలు మాత, గంగ రత్న, ప్రభావతి, అంగన్వాడి లబ్ధిదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ పిల్లలను వారి తల్లిదండ్రులు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని.3-6 సంవత్సరాల పిల్లలకు అంగనవాడి కేంద్రాలు మొదటి పునాది అని పేర్కొన్నారు. ఆహ్లాద వాతావరణంలో పిల్లలకు అర్థమయ్యే విధంగా అంగన్వాడీలో కార్యకర్త చెప్పేటటువంటి పాటలు, కథలు చక్కగా నేర్చుకుంటారు



అని శారీరక అభివృద్ధి, మానసిక అభివృద్ధి, భాషాభివృద్ధి, కళాత్మక అభివృద్ధి, సృజనాత్మకత డెవలప్ అవుతాయని.. సూపర్వైజర్ చెప్పారు. పౌష్టికాహార విషయంలో తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854